GHMC
hmda Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 20-05-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

- సెల్లార్ తవ్వకాలతో ప్రజల్లో భయాందోళనలు, పార్కింగ్ నిబంధనలకు తూట్లు
- చూసీ చూడనట్టు జీహెచ్ఎంసీ అధికారుల వైఖరి
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి
- టౌన్ ప్లానింగ్ అధికారులపై అనుమానాలు అక్రమ నిర్మాణాలకు అండగా ఎవరు?
- కిష్టారెడ్డిపేటలోనూ అక్రమ భవనాల నిర్మాణాల జోరు
- హెచ్ఎండీఏ నిబంధనలకు బిల్డర్ల బేఖాతరు చేస్తున్న వైనం
- ప్రజా భద్రతకు ముప్పుగా అక్రమ భవనాలు...
- అడ్డుకట్ట ఎప్పుడంటున్న ప్రజలు
- చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్న అమీన్‌పూర్ జీహెచ్ఎంసీ అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి స్థానికుల్లో ఆగ్రహం
- ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న స్థానికులు



## పటేల్ గూడ లో అనుమతులు లేకుండానే
# భారీ కమర్షియల్ నిర్మాణం

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మే 19:**

అమీన్‌పూర్ పరిధిలోని పటేల్‌గూడ ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా భారీ కమర్షియల్ భవన నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. అనుమతులు లేకుండానే భారీ స్థాయిలో సెల్లార్ తవ్వకాలు చేపట్టి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. కమర్షియల్ భవనాలకు తప్పనిసరిగా ఉండాల్సిన పార్కింగ్

4లో

## కాంట్రాక్టర్ల 'అరకొర"పనితనం..
# అధికారుల ఉదాసీనత!

- రోడ్డు వేశారు.. మట్టిని మరిచారు!
- అమరవాదిలో ప్రమాదకరంగా మారిన కొత్త సీసీ రోడ్డు.. వాహనదారుల అవస్థలు
- పట్టించుకోని అధికారులు, కౌన్సిలర్



6లో

## యువతకు మంచి సందేశాత్మక చిత్రం ఓ తండ్రి కథ.

- మంచి ప్రజాదరణ పొందుతున్న చిత్రం ....
- నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన చిత్రం .....
- మెసేజ్ ఓరియెంటెడ్ చిత్రం గా గుర్తింపు ....
- దేవరకొండ మనోజ్ థియేటర్లో ప్రదర్శించిన ఓ తండ్రి కథ ....
- చిన్న చిత్రాలను సినీ పరిశ్రమ ప్రోత్సహించాలి ....
- ప్రొడ్యూసర్ గా లెంకల సాగర్ రెడ్డి మరిన్ని సందేశాత్మక చిత్రాలను నిర్మిస్తా......

8లో

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 19:** రైతులు తీసుకువచ్చిన ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్ణీత సమయంలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏవోలు, ఏపీఎంలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలు, సంబంధిత శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వరి కొనుగోలు కేంద్రాల్లో డాటా ఎంట్రీ, ట్రక్ షీట్ జనరేషన్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 24 గంటల్లోగా పురోగతి కనిపించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కొన్ని రైస్ మిల్లుల వద్ద లారీలు నిలిచిపోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వెంటనే లారీలను ఫ్రీ చేసి ధాన్యాన్ని అన్లోడ్ చేయించాలని ఆదేశించారు. రైస్ మిల్లుల వద్ద లారీలు ఎక్కువసేపు ఆగకుండా తహసీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కొంతమంది మిల్లర్లు సహకరించడం లేదని సమాచారం ఉందని, ప్రతి రైస్ మిల్లులో ఎంత ధాన్యం అన్లోడ్ చేశారన్న వివరాలను సేకరించి, నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న మిల్లర్లపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హమాలీల సమస్యలు ఉన్నచోట వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిల్లుల వద్ద పోలీసు అధికారులు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు పరస్పర సమన్వయంతో పనిచేసి ధాన్యం రవాణా, అన్లోడింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని పేర్కొన్నారు. ప్రతిరోజూ మండలాల వారీగా, మిల్లర్ల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ట్యాబ్ ఎంట్రీలు, ట్రక్ షీట్ జనరేషన్ వివరాలను పర్యవేక్షించాలని సివిల్ సప్లై అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 5,32,655 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. 5,573 మంది రైతుల ఖాతాల్లో రూ.89.85 కోట్లు జమ చేసినట్లు జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ తెలిపారు. ఇప్పటివరకు 3,520 టార్పాలిన్ కవర్లు సరఫరా చేసినట్లు మార్కెటింగ్ డీఎం శ్రీకాంత్ వెల్లడించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ సంగీత, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతితో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితా పై అవగాహన సదస్స..



**ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు మాత్రమే ఉండేలా చూడటం కాంగ్రెస్ పార్టీ బీఎల్ఏ లా బాధ్యత...!**

**కొందుర్గు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొవ్వూరి పురుషోత్తం రెడ్డి...**

**క్రైమ్ మిర్రర్ :కొందుర్గు :-** కొందుర్గు మండల కేంద్రంలో ని రెవిన్యూ కార్యాలయం లో మండల తహసీల్దార్ అజం ఆలీ ఆధ్వర్యంలో జరిగిన 'ఎస్ ఐ ఆర్ :(స్పెషల్ ఇంటెన్సీవ్ రివజన్) పై అవగాహన సదస్సు లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోవ్వూరి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు మాత్రమే ఉండేలా చూడటానికే 'సర్' నిర్వహిస్తున్నారు ,అనర్హుల పేర్లు ఉండటానికి వీల్లేదు. అందుకే ఓటర్లంతా ఈ కార్య క్రమంలో ఉత్సాహంగా పాల్గొనే విధంగా కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఏ లు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క సర్వే ఉమ్మడి రాష్ట్రంలో చివరిసారిగా 2002లో జరిగింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత మొదటి సారి చేపట్టనున్నారు. ఇప్పటికే అధికారులు 2002 నాటి, తాజా ఓటర్ల జాబితాలను బీఎల్వోలకు అందించారు. అభ్యంతరాలుంటే అప్పీలుకు వెళ్లొచ్చు జులై 31న ప్రచురించే ముసాయిదా జాబితాలో పేరు రాకున్నా, సర్వేలో పాల్గొనలేకపోతే సర్వే సమయంలో ఓటర్లు తమ వివరాలను నమోదు చేసుకోలేకపోతే, వివిధ కారణాలతో పాల్గొనలే కపోతే... జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఉండే అభ్యంతరాలు, ఫిర్యాదుల సమయంలో ఫాం-6 సమ ర్పించి తమ పేరును నమోదు చేసుకోవచ్చు. కొత్త ఓటరు సైతం ఇదే ఫారాన్ని వాడాల్సి ఉంటుందని తెలియ జేశారు చేశారు.




## దొంగతనాల నియంత్రణలో పోలీసుల వైఫల్యం - కథలపూర్ పీఎస్ ముందు రైతుల ధర్నా...!

**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** కథలపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు రైతులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. గత కొంతకాలంగా మండల పరిధిలోని ఎస్ఆర్ఎస్పి (రాజా) వరద కాలువ వెంబడి సాగు చేసుకుంటున్న పంట పొలాల్లో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మాయమవుతున్న వ్యవసాయ పరికరాలు.పొలాల్లో ఏర్పాటు చేసుకున్న విద్యుత్ మోటార్లు, వైర్లు, పైపులు మరియు ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర ఉండే రాగి తీగలు రాత్రికి రాత్రే మాయమవుతున్నాయని రైతులు ఆవేదన చెందారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు నీరందించే కీలక సమయంలో ఇలాంటి దొంగతనాలు జరగడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు భారాలు: ఒక్కో మోటార్ విలువ వేలల్లో ఉంటుందని, దొంగతనాల వల్ల మళ్లీ కొత్తవి కొనుగోలు చేయడం భారంగా మారిందని రైతులు తెలిపారు. గతంలో దొంగలను పట్టుకుని పోలీసులకు అప్పగించినా, వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే మళ్లీ మళ్లీ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని రైతులు ఆరోపించారు.వెంటనే నిందితులను అరెస్టు చేసి, తమకు న్యాయం చేయాలని, రాత్రి సమయాల్లో పొలాల వద్ద గస్తీ పెంచాలని డిమాండ్ చేశారు.పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించిన రైతులు, సమస్య పరిష్కారమయ్యే వరకు కదిలేది లేదని స్పష్టం చేయడంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం పోలీసులు జోక్యం చేసుకుని, దొంగతనాల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

## రాత్రివేళ భవనంపై నుండి పడి వ్యక్తి మృతి



**చౌటుప్పల్,మే 19, క్రైమ్ మిర్రర్ :** రాత్రివేళ నిద్రమత్తులో ప్రమాదవశాత్తు భవనం మూడో అంతస్తు నుండి కిందపడి ఓ వ్యక్తి దుర్మరణం పాలైన ఘటన చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... చత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన సీతారాం ( 24) వృత్తి రీత్యా మేస్త్రి పని కోసం ఐదు నెలల క్రితం చౌటుప్పల్ కు వచ్చి బంగారి గడ్డలో నివాసం ఉంటున్నారు.తంగడపల్లి రోడ్డులోని సత్యనారాయణ వెంచర్ లో జరుగుతున్న ఒక ఇంటి నిర్మాణంలో మేస్త్రి పని నిమిత్తం ఇతనికి వరుసకు అన్న అయినా రాజు యాదవ్ వద్దకు వెళ్ళాడు. ఆ తర్వాత సీతారాం కూడా అతని కోసం అట్టి ఇంటికి 18 వ తేదీ సోమవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో వెళ్ళాడు. వారు కాసేపు మాట్లాడుకుని అట్టి ఇంటి మూడవ అంతస్తుపై రాత్రి 10 గంటల సమయంలో పడుకున్నారు. ఆ తర్వాత రాజు యాదవ్ 19 వ తేదీ మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు లేచి చూడగా అతని పక్కన అతని తమ్ముడు కనబడకపోవడంతో చుట్టూ చూడగా అతని తమ్ముడు గ్రౌండ్ ఫ్లోర్ నందు లిఫ్ట్ కొరకు తీయబడిన గుంతలో పడి ఉన్నాడు. అతడు వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో ప్రైవేట్ వాహనంలో చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డ్యూటీ డాక్టర్ పరీక్షించి అప్పటికే అతను మరణించినట్లు తెలిపినారు. అతడు అర్ధరాత్రి సమయంలో టాయిలెట్ కు లేచి నిద్ర మత్తులో ప్రమాదవశాత్తు మూడవ అంతస్తు నుండి కాలుజారి కింద పడి తలకు బలమైన రక్తగాయమై చనిపోయినట్లు వారు భావిస్తున్నారు. మృతుడి అన్న రాజు యాదవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు సిఐ తెలిపారు.




# సమస్యల సాధనకై సమ్మె బాట పట్టిన వివోఏ లు

**ఆత్మకూరు(ఎం), మే 19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తమ సమస్యల సాధనకై వివోఏ(గ్రామ సంఘం అసిస్టెంట్)జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక మండలం లోని వివోఏలు సమ్మె బాట పట్టారు. మంగళవారం స్థానిక మండల మహిళ సమాఖ్య కార్యాలయం ముందు నిరసన తెలియజేసి రిలే నిరాహార దీక్షకు కూర్చున్నారు. ఈ సందర్భంగా వివోఏ ల సంఘం జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష మాట్లాడుతూ సుమారు గత ఇరవై ఏండ్లుగా గ్రామ సంఘాల అసిస్టెంట్స్ గా పని చేస్తున్నా మాకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేదని, చాలీ చాలని జీతాలతో జీవనాన్ని గడుపుతున్నాము అని వివోఏ లకు కనీసం వేతనం ఇరవై వేల రూపాయలు ఇవ్వాలని,ఇన్సూరెన్స్ కల్పించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, అర్హులైన వివోఏ లకు సీసీ(కమ్యూనిటీ కో ఆర్డినేటర్) లుగా పదోన్నతి కల్పించాలని వివోఏ ల మెడమీద కత్తిలా వేలాడుతున్న జీవో 58 ను సవరించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ దీక్షల్లో వివోఏ ల సంఘం నాయకులు మర్యాల నాగభూషణం,వేముల నర్సింహ్మ,తవిటి స్వప్న, పాశం శ్యామల,ఎస్ఆర్ కిషన్, కానుకుంట్ల శ్రీనివాస్,ఎం జయమ్మ,పోలేపాక భాగ్యమ్మ, కోరకొప్పుల సుధాకర్,నోముల సరిత,కొమ్ము సుచరిత, భూషి ఉపేంద్ర,మర్రిపల్లి ప్రమీల, ఏశబోయిన లావణ్య,ఎం విజయలక్ష్మీ,ఉప్పల విజయ, నామాల రాజు, కే మౌనిక,యాస మహేశ్వరీ, జీడిమల్ల సునీత, తదితరులు పాల్గొన్నారు.


## లలితండ రవి గౌడ్ మృతదేహానికి పూల వేసి నివాళు లు అర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం),మే19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం రేగులకుంట గ్రామానికి చెందిన తండ రవి గౌడ్ గుండెపోటుతో మృతిచెందడం తీవ్ర విషాదకరం. మంగళవారం రోజున ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రేగులకుంట గ్రామానికి చేరుకొని తండ రవి గౌడ్ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తండ రవి గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయి "ఆర్మ్ భారత్ ఏఐ చాలెంజ్"లో బీవీఆర్ఐటీ విద్యార్థుల ఘన విజయం

**ప్రథమ బహుమతితో పాటు రూ.1 లక్ష ప్రైజ్ మనీ కైవసం**




**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 19:** బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు జాతీయ స్థాయి సాంకేతిక పోటీలలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రముఖ సెమీకండక్టర్ సంస్థ ఆర్మ్ హోల్డింగ్స్ ఆధ్వర్యంలో బెంగుళూరులో నిర్వహించిన "ఆర్మ్ భారత్ ఏఐ చాలెంజ్" పోటీలలో సమస్యా విభాగం5వ కేటగిరీలో కళాశాలకు చెందిన "అడ్ ఆస్ట్రా" జట్టు ప్రథమ విజేతలుగా నిలిచింది. విజేతలకు రూ.1 లక్షల ప్రైజ్ మనీతో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ ప్రాజెక్టుకు కళాశాల అధ్యాపకులు డా. యు. జ్ఞానేశ్వర చారి మార్గదర్శకత్వం వహించగా, మూడవ సంవత్సరం ఈసీఈ విద్యార్థులు చేరాల రోహన్ కుమార్ మరియు కార్తీక్ పాకాల అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వినూత్న ప్రాజెక్టును రూపొందించారు. "రియల్ టైమ్ ఆబ్జెక్ట్ డిటెక్షన్ యూజింగ్ హార్డ్వేర్ యాక్సిలరేటెడ్ సి.ఎన్.ఎన్ ఆన్ జైలింక్స్ జింక్ ఎఫ్పీజీఏ విత్ ఆర్మ్ ప్రాసెసర్" అనే అంశంపై రూపొందించిన ఈ ప్రాజెక్ట్ జాతీయ స్థాయిలో విశేష ప్రశంసలు అందుకుంది. జైలింక్స్ జింక్ ఎఫ్పీజీఏ మరియు ఆర్మ్ ప్రాసెసర్ల సహాయంతో రియల్ టైమ్ ఆబ్జెక్ట్ డిటెక్షన్‌ను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించే విధానాన్ని విద్యార్థులు అభివృద్ధి చేశారు. ఎడ్జ్ ఏఐ, ఎంబెడెడ్ సిస్టమ్స్ రంగాల్లో ఈ ప్రాజెక్ట్ వినూత్న సాంకేతిక పరిష్కారంగా నిలిచిందని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ శ్రీ కె.వి. విష్ణురాజు, వైస్ ఛైర్మన్ శ్రీ రవిచంద్రన్ రాజగోపాల్, కార్యదర్శి శ్రీ ఆదిత్య విస్సం విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు ఆధునిక ల్యాబ్ సౌకర్యాలు కల్పించడం వల్లే ఇటువంటి విజయాలు సాధ్యమవుతున్నాయని వారు పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్, ఈసీఈ విభాగాధిపతి డా. సంజీవ్ రెడ్డి, కళాశాల మేనేజర్ బి. బాపిరాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ టీఎల్ఎన్ సురేష్ విద్యార్థులను అభినందిస్తూ... భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ విజయం బీవీఆర్ఐటీ కళాశాలకు మరో గౌరవాన్ని తీసుకువచ్చిందని కళాశాల వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

# ఇండ్ల ఘనంగా ప్రక్రియను పారదర్శకంగా,సమర్థవంతంగా నిర్వహించాలి

**-ప్రజలు ఎన్యూమారేటర్ల కు సహకరించాలి...**

**-చౌటుప్పల్ లో ఇండ్ల గణన ప్రక్రియ పరిశీలన...**

**-యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**చౌటుప్పల్, మే 19, క్రైమ్ మిర్రర్ :** జనగణన-2027 మొదటి విడతలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు మంగళవారం చౌటుప్పల్ లో జరుగుతున్న ఇండ్ల గణన ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటింటి సర్వే సక్రమంగా, పారదర్శకంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత ఎన్యుమరేటర్లదే అని తెలిపారు .నిర్దేశిత నిబంధనల ప్రకారం మొబైల్ యాప్ ద్వారా స్పష్టమైన, కచ్చితమైన వివరాలను సేకరించాలాన్నారు మొదటి దశలో మే 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకు ఇళ్ల గణన నిర్వహిస్తారని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు.అందరి వివరాలు గోప్యంగా ఉంచాలని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ఎన్యూమరేటర్లు అడిగే ప్రశ్నలకు ఎలాంటి దాపరికం లేకుండా ఖచ్చితమైన సమాధానాలు చెప్పాలని, దీనివల్ల ప్రభుత్వానికి సరైన లెక్కలు అందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వి శేఖర్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, ఎమ్మార్వో వీరబాయి , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా కళా పురస్కార అవార్డు గ్రహీత వాకిటి రామ్ రెడ్డికి సన్మానం

**ఆత్మకూరు(ఎం), మే 19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం, పులిగిల్ల గ్రామానికి చెందిన ఆత్మీయ భారతి వ్యవస్థాపక అధ్యక్షులు వాకిటి రామ్ రెడ్డి ఇటీవల రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో ప్రజాకవి పురస్కారం అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి నాట్య కళామండలి కళాకారులు రామ్ రెడ్డిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాకవి రామ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) లో శ్రీ రామలింగేశ్వర స్వామి నాట్య కళామండలి ఏర్పడి 85 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా పౌరాణిక నాటక రంగంలో కళాకారులు కలలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. నాట్య కళామండలి కళాకారులను రామ్ రెడ్డి సన్మానించి, కూరెళ్ల విఠలాచార్య జీవిత చరిత్ర పై ముద్రించిన చరితార్థుడు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ భారతి ప్రధాన కార్యదర్శి రెబ్బే మల్లికార్జున్, రామలింగేశ్వర స్వామి నాట్య కళామండలి అధ్యక్షుడు గుండె గాని ఐలయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు పైళ్ల పద్మా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ పైళ్ల దామోదర్ రెడ్డి, కళాకారులు రచ్చ శంకర్, పంజాల నరసయ్య గౌడ్, మాదా రవి, దిగోజు నరసింహ చారి, ఎలిమినేటి నగేష్, ఎండి అజీముద్దీన్, బండారి సత్తిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.





## గంగుల సంజీవరెడ్డి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు(ఎం),మే19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం తెర్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు గంగుల సంజీవ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలు కృషి చేసిన సంజీవ రెడ్డి మృతిచెందిన వార్త తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వెంటనే తెర్యాల గ్రామానికి చేరుకొని వారి మృతదేహానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుడు తండ రవీందర్ గౌడ్ కుటుంబానికి 5వేల ఆర్థిక సహాయం

### అందచేసిన బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య

**ఆత్మకూరు(ఎం),మే19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్(ఎం)మండలం కొరటికల్ గ్రామం మదిరే రేగులకుంటలో అకస్మాత్తుగా తండ రవీందర్ గౌడ్ మృతి చెందినారు.వారికి కొరటికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత ఐలయ్య నిరుపేద కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ సర్పంచ్ కట్టెకోల సుశీల హనుమంతు గౌడ్,ఉపసర్పంచ్ మామిడి నర్సిరెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ బొడిగె వెంకటయ్య గౌడ్, తాజామాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్,కందటి అనంతరెడ్డి,దేవస్థాన కమిటీ చైర్మన్ మురారిశెట్టి సురేష్ గుప్తా, గొడిశాలి నారాయణ,వార్డ్ మెంబర్ మధుగాని పాండు, మధుగాని అంజయ్య,కట్టెకోల అబ్బ సాయిలు, వాకిటి నర్సిరెడ్డి, కట్టెకోల సిద్దయ్య,కోల సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

- ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలి....
- పిహెచ్సి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి...
- ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన...
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**చౌటుప్పల్,మే 19, క్రైమ్ మిర్రర్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగెడపల్లిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, గర్భిణీ స్త్రీలకు అందజేస్తున్న ఆరోగ్య పరీక్షలు, నిర్మాణంలో ఉన్న నూతన భవనం పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సరైన చికిత్స అందేలా చూడాలని సూచించారు.ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎన్సీడీ క్యాంపును కలెక్టర్ పరిశీలించారు. క్యాంపుకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి, వారికి అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీల రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, అవసరమైన మందులు సమయానికి అందించాలని వైద్య అధికారులకు ఆదేశించారు. అనంతరం గర్భిణీ స్త్రీల ఆరోగ్య రికార్డులను పరిశీలించి, వారు ప్రతి నెలా రెగ్యులర్గా చెకప్కు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయా, అవసరమైన మందులు సరిపడా నిల్వలో ఉన్నాయా అనే విషయాలపై ఆరా తీశారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, హైరిస్క్ కేసులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం అందించాలని సూచించారు. పి హెచ్ సి పరిధిలో ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు.దఅనంతరం నిర్మాణంలో ఉన్న నూతన పి హెచ్ సి భవనాన్ని పరిశీలించారు. భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఎంత మేరకు ధాన్యం నిల్వ ఉందని, ఎంత మేర కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొలుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వీరాబాయి, జిల్లా వైద్యాధికారి మనోహర్, మండల వైద్యాధికారి సిహెచ్ కాటంరాజు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పటేల్ గూడ లో అనుమతులు లేకుండానే భారీ కమర్షియల్ నిర్మాణం

స్థలం, సెట్బ్యాక్లు, అగ్నిమాపక భద్రతా ప్రమాణాలు పూర్తిగా విస్మరించబడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రింబవళ్లు భారీ యంత్రాలతో నిర్మాణ పనులు సాగుతున్నప్పటికీ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణానికి సంబంధించి పూర్తి స్థాయి అనుమతులు లేకుండానే సెల్లార్ తవ్వకాలు చేపట్టడం వల్ల పరిసర భవనాలకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు కేవలం తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వెళ్లిపోతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఫీజులు, పన్నులు తప్పించుకునేందుకు కొంతమంది బిల్డర్లు అక్రమ మార్గాలు అనుసరిస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. కొంతమంది అధికారుల సహకారంతోనే ఈ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు కూడా వ్యక్తమవుతున్నాయి. అదేవిధంగా కిష్టారెడ్డిపేట దుర్గానగర్ ప్రాంతంలో కూడా అనుమతులు లేకుండా అనేక భవనాలు నిర్మిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం హెచ్ఎండీఏ, మున్సిపల్ అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ, అదనపు పన్నులు తప్పించుకునేందుకు కొంతమంది బిల్డర్లు అడ్డదారులు తొక్కుతున్నారని సమాచారం. దీనికి స్థానిక అధికారుల సహకారం కూడా ఉన్నట్టుగా వినికిడి.

అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయ నష్టం జరుగుతోందని, భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడే అవకాశం ఉందని



పట్టణాభివృద్ధి నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పూర్తి స్థాయి విచారణ జరిపి అక్రమ నిర్మాణాలపై, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# మిల్లర్ల దోపిడీని నియంత్రించడంలో ప్రభుత్వ వైఫల్యం

**బితెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**
**మాటూరి బాలరాజు గౌడ్**



**చౌటుప్పల్,మే19, క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని జై కేసారం గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ మంగళవారం పరిశీలించి మాట్లాడుతూ.. రైతులు తమ ధాన్యాన్న జై కేసారంలోని మార్కెట్ కు తీసుకువచ్చి 40 రోజుల తరబడి పడి గాపులు గాస్తున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే లారీల కొరతను నివారించి వడ్లుకొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధాన్యము కొనుగోలు ఇలాగే కొనసాగితే జూన్ 15 వరకు అయినా కొనుగోలు పూర్తికావని ఇంకా ఈ రెండు కేంద్రాలలో ఆరువేల బస్తాల వరకు ధాన్యం కాంటాలు కావలసి ఉందని తెలిపారు.కంటా వేసిన బస్తాలు లారీల కొరతతో లారీలు రాక మార్కెట్లో నిలిచిపోయాయని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ సీజన్ ప్రారంభమైన ముందస్తు చర్యలు తీసుకొని దాన్యం కొనుగోలను ముందుచూపుతో ప్లాన్ రూపొందించుకోకుండా లక్షలాదిమంది రైతులని నట్టేట ముంచుతున్నారని పేర్కొన్నారు. ధాన్యం తూకం వేసినప్పుడు-ఎా గ్రేడ్ ధాన్యంగా కొనుగోలు చేసినవి మిల్లుకు పోయిన తర్వాత దీ గ్రేడ్ కింద తేమ పేరుతో,తాలు పేరుతో బస్తాకో కిలో,రెండు కిలోలు తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని దీనిపై జిల్లా అధికారులు,స్థానిక ఎమ్మెల్యే, జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని ఈ దోపిడీని నివారించాలని, అక్రమాలకు పాల్పడుతున్నటువంటి మిల్లులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పొట్ట శ్రీనివాస్, రాగీరు కిష్టయ్య, రైతు సంఘం గ్రామ అధ్యక్షులు సవిరెడ్డి సత్తి రెడ్డి, నాయకులు మాడ గోని మారయ్య, వనం చంద్రయ్య, జీంద్రు లక్మా రెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మెడికల్స్ బంద్ ర్యాలీకి అనుమతి కోరుతూ ఏసీపీకి వినతిపత్రం

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** మెడికల్స్ బంద్ పిలుపులో భాగంగా బుధవారం తలపెట్టిన శాంతియుత ప్రదర్శన, ర్యాలీకి అనుమతి ఇవ్వాలని కోరుతూ స్థానిక మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులు చాంద్రాయణగుట్ట ఏసీపీ ఎ. సుధాకర్ కి మంగళవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ముఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ... తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై బుధవారం చేపట్టే మెడికల్ షాపుల బంద్ పూర్తి ప్రశాంత వాతావరణంలో జరుగుతుందని స్పష్టం చేశారు. బాధ్యతా యుతమైన పౌరులుగా చట్టాన్ని, శాంతిభద్రతలను గౌరవిస్తూనే ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని అధికారులకు వివరించారు. ఈ మేరకు తాము చేపట్టబోయే ర్యాలీకి పోలీసు భద్రతతో కూడిన అనుమతులు మంజూరు చేయాలని ఏసీపీ ని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో స్థానిక మెడికల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు ఫార్మసీ వ్యాపారులు ఉన్నారు.






# సుందరయ్య ఆశయాలను సాధిస్తాం

**బూరుగు కృష్ణారెడ్డి సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి**

**చౌటుప్పల్, మే 19, క్రైమ్ మిర్రర్:** భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధుడు, కమ్యూనిస్టు గాంధీగా ప్రసిద్ధి చెందిన పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ చౌటుప్పల కమిటీల ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సుందరయ్య జీవితం పీడిత ప్రజల విముక్తికి, సామ్యవాద స్థాపనకు, అంకితమైనదని అన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమానికి ఆయన పునాది వేశారని, భూ పోరాటాలు, వ్యవసాయ కార్మికులను ఏకం చేసి, అంటరానితనంపై పోరాడారని అన్నారు.నిజాం నిరంకుశ పాలన,భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆయన ప్రత్యక్షంగా పాల్గొని సాయుధ దళాలకు నాయకత్వం వహించారని అన్నారు. ఎమ్మెల్యేగా నాలుగుసార్లు ఎన్నికై, పేదల సమస్యలపై చట్టసభలలో గలమెత్తిన గొప్ప నాయకుడని అన్నారు. సుందరయ్య ఆశయ సాధన కోసం పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, భావనలపల్లి స్వామి, రమేష్, ఆకుల ధర్మయ్య పాల్గొన్నారు .



**తెలంగాణ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహా రెడ్డిని ఎస్సీ డిపార్టెంట్ జిల్లా అధ్యక్ష పదవీ కోసం దళిత నాయకులు ఓంప్రకాష్ కలిసి మనవి చేయడం జరిగినది. గత 20సంవత్సరాల నుండి దళితుల సమస్యల పైన ఎన్నో కార్యక్రమాలు చేశానని, అసైన్డ్ ల్యాండ్స్, లెదర్ సొసైటీ, వర్గీకరణ విషయంలో పోరాటం చేస్తున్నానని, జిల్లా అధ్యక్ష పదవితో మరింత గొప్పగా పని చేస్తూ, కాంగ్రెస్ పార్టీ దళితులకు చేసిన మంచిని గ్రామా గ్రామనా ప్రచారం చేస్తానని మనవి చేశారు(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)**

# సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆత్మకూరు(ఎం),మే19/క్రైమ్ మిర్రర్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనకు కొత్త అర్థం తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నాయకత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని పారదర్శకంగా ప్రజలకు అందిస్తోంది. మధ్యవర్తులు, పైరవీలు, కమిషన్లకు తావులేకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సహాయం నేరుగా అందేలా చర్యలు కొనసాగుతున్నాయి.పెన్షన్, రేషన్ కార్డు, సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ వంటి పథకాల కోసం ఎవరైనా డబ్బులు అడిగినా, కిరాయిల పేరుతో ఇబ్బంది పెట్టినా వెంటనే అధికారులకు లేదా ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.“ఇది ప్రజల ప్రభుత్వం.మీ హక్కు మీ చేతికే చేరే ప్రభుత్వం.లక్షల రూపాయల సహాయం అందిస్తున్న ప్రభుత్వం, మధ్యలో ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదు.ప్రజల కష్టాలు తెలుసుకుని సేవ చేయడమే మా లక్ష్యం” అని పేర్కొన్నారు.ప్రతి పేద కుటుంబానికి అండగా నిలుస్తూ, పారదర్శక పాలనతో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు.

# కల్లాల్లో వరి ధాన్యం కనుకరించని కాంగ్రెస్ ప్రభుత్వం

**ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**

**ఆత్మకూరు(ఎం),మే19/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో వారు కాంగ్రెసు ప్రభుత్వం వడ్లను కొనుగోలు చేయడంలో తాత్సారం చేస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తోంది అని తెలిపారు.కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడంలో చూపిన ఉత్సాహం కొనుగోలు చేయడంలో చూపించడంలో లేదన్నారు. ప్రారంభించినప్పుడు కనిపించిన ప్రజాప్రతినిధులు, అధికారులు కనిపించడంలేదు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులైనా10శాతం వడ్లను కొనుగోలు చేయాని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. నిద్రపోతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సోయిలేని మంత్రులు, పట్టించుకోని ఎమ్మెల్యేలు అని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి ఇంకనైన నిద్రను వీడి రైతులు పోసిన కల్లాల్లోని వరి ధాన్యాన్ని త్వరత్వరగా కొనుగోలు చేయాలని కోరారు. వర్షాకాల సమీపిస్తున్న తరుణంలో కొనుగోలు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





## ఉస్మాన్ నగర్ కేజీబీవీలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

**60 లక్షల వ్యయంతో నిర్మాణ పనులకు శ్రీకారం**

**మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**విద్యార్థుల ప్రతిభపై అభినందనలు తెలిపిన ప్రజాప్రతినిధులు**

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మే 19:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం తెల్లాపూర్ డివిజన్ ఉస్మాన్ నగర్ పరిధిలోగల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గది నిర్మాణ పనులకు మంగళవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి గారితో కలిసి పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గత పది సంవత్సరాలుగా ఉస్మాన్ నగర్ కస్తూర్బా గాంధీ విద్యాలయం విద్యార్థులు పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి సమస్య రాజకీయాలకు అతీతమైన ప్రజా సమస్య అని గుర్తించి, ప్రజల ఇబ్బందులను నిజాయితీగా వెలుగులోకి తీసుకురావాలి : బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** నార్సింగి సర్కిల్ మణికొండ, నేక్నంపూర్ డివిజన్లలో నీటి సమస్య లేదని కొందరు పత్రికా విలేకరుల ముందు చేస్తున్న ప్రకటనలను స్థానిక ప్రజలు జాగ్రత్తగా గమనించాలని ది సిటిజెన్ కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి కోరారు. ప్రధాన పైప్‌లైన్ల నుంచి నేరుగా బల్క్ నీటి సరఫరాలు ఇస్తున్నప్పటికీ, సరైన డిస్ట్రిబ్యూషన్ లైన్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల సాధారణ ప్రజలకు తగిన స్థాయిలో నీటి సరఫరా అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ఘనంగా ప్రారంభించిన ఈఎస్ఆర్ లు (ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్లు) ఇప్పటికీ పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాకపోవడంపై సంబంధిత అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే, శాస్త్రీయ ఆధారాలు లేకుండా విధించిన ఐదేళ్ల పాత నీటి బిల్లుల మాఫీ అంశంపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ప్రజలు వేల రూపాయలు వెచ్చించి ప్రైవేట్ ట్యాంకర్లపై ఆధారపడుతున్న వాస్తవ పరిస్థితులను దాచిపెట్టడం సరికాదన్నారు. నీటి సమస్య రాజకీయాలకు అతీతమైన ప్రజా సమస్య అని గుర్తించి, ప్రజల ఇబ్బందులను నిజాయితీగా వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి కుటుంబం జీవన హక్కుతో ముడిపడి ఉన్న ఈ అంశంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. నీరు జీవం నీటి కోసం ప్రజల గొంతు బలంగా వినిపించాలి అని బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంట్రాక్టర్ల 'అరకొర"పనితనం.. అధికారుల ఉదాసీనత!

**రామకృష్ణాపూర్, మే19(క్రైమ్ మిర్రర్) :** క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది 5వ వార్డులో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు అసంపూర్తి పనులతో ప్రమాదకరంగా మారింది. అమరవాది నుంచి మంచిర్యాల వైపు వెళ్లే ప్రధాన మార్గంలో నిర్మించిన ఈ రహదారి ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న ఇరువైపులా మట్టి వేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీసీ రోడ్డు నిర్మాణం అనంతరం రహదారి పక్కలను మట్టితో చదును చేయాల్సి ఉండగా, ఆ పనులను కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో రోడ్డు అంచులు లోతుగా మారి, ఎదురుగా వాహనాలు వచ్చినప్పుడు పక్కకు తప్పుకునే క్రమంలో ద్విచక్ర వాహనాలు అదుపుతప్పే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారి అంచులు స్పష్టంగా కనిపించకపోవడంతో ప్రమాదాల భయం వెంటాడుతోందని వాహనదారులు చెబుతున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత రహదారి నిర్మాణం జరిగినా, అసంపూర్తి పనులతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వార్డు కౌన్సిలర్‌తో పాటు సంబంధిత అధికారులు స్పందించి రహదారి ఇరువైపులా మట్టి వేసి చదును చేయాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



**ప్రయాణించాలంటే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకోవాల్సిందే!**

ఎన్నో ఏళ్ల ఎదురుచూపుల తర్వాత రోడ్డు వేసిన మా తిప్పలు తప్పడం లేదు. రోడ్డు పూర్తయి రెండు నెలలు గడుస్తున్న పక్కన మట్టి వేయకపోవడంతో బైక్ లపై వెళ్లేటప్పుడు కింద పడిపోతున్నాం. రాత్రిపూట ప్రయాణించాలంటే భయమేస్తుంది. వర్షాలు పడితే రోడ్డు మరింత ప్రమాదకంగా మారుతుంది వార్డు కౌన్సిలర్, అధికారులు వెంటనే రోడ్డు ఇరువైపులా మట్టిని పోయించి చదును చేయించాలి

**గడ్డం రవీందర్, అమరవాది,**



# వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు వినియోగం పెరుగుతోంది





**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) :** హైదరాబాద్‌లోని ఐసీఏఆర్–భారత వరి పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో "రైస్ ఏఐ స్ట్రెస్ ఎవాల్యుయేటర్ (రైజ్)" ప్రాజెక్ట్‌కు సంబంధించిన భాగస్వాముల వర్క్‌షాప్ మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఆధునిక వ్యవసాయంలో కృత్రిమ మేధస్సు వినియోగాన్ని విస్తరించేందుకు ఈ కార్యక్రమం వేదికైంది. ఈ కార్యక్రమానికి సంస్థ డైరెక్టర్ డా. ఆర్.ఎం. సుందరం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ విద్యా విభాగం మాజీ డైరెక్టర్ డా. సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ఆర్.ఎం. సుందరం మాట్లాడుతూ, రైతులకు సకాలంలో సరైన సలహాలు అందించేందుకు డిజిటల్ సాంకేతికతల వినియోగం ఎంతో అవసరమని పేర్కొన్నారు. రైజ్ మొబైల్ యాప్ ద్వారా వరి పంటల్లో కనిపించే తెగుళ్లు, పురుగు సమస్యలను చిత్రాల ఆధారంగా సులభంగా గుర్తించి, తగిన నిర్వహణ సూచనలు అందించవచ్చని తెలిపారు. రైతులు యాప్‌లో అప్లోడ్ చేసే ఫోటోలకు భౌగోళిక గుర్తింపు సదుపాయం కల్పించడం ద్వారా ఏ ప్రాంతంలో ఏ సమస్య ఎక్కువగా ఉందో గుర్తించవచ్చని చెప్పారు. దీని ఆధారంగా భవిష్యత్ పంట సీజన్లలో రైతులకు ముందస్తు హెచ్చరికలు, నిర్వహణ సూచనలు అందించే అవకాశం ఉంటుందని వివరించారు. ముఖ్య అతిథి డా. సుధారాణి మాట్లాడుతూ, వ్యవసాయ విస్తరణలో స్మార్ట్ సాధనాల పాత్ర రోజురోజుకీ పెరుగుతోందని తెలిపారు. రైతులకు అందించే సూచనలు స్థానిక భాషలో ఉండాలని, యాప్‌లో ఫోటోలు అప్లోడ్ చేసే ప్రక్రియను మరింత సులభతరం చేయాలని సూచించారు. అలాగే వివిధ వ్యవసాయ వాతావరణ మండలాల ఆధారంగా యాప్ పనితీరును ధృవీకరించడం, అన్ని రకాల మొబైల్ ఫోన్లలో సులభంగా పనిచేసే విధంగా రూపకల్పన చేయడం, రైతులకు అనుకూలమైన వినియోగదారులకు స్నేహపూర్వక వ్యవస్థ అందించడం అవసరమని పేర్కొన్నారు. యాప్‌లో చాట్‌బాక్స్ ఆధారిత వ్యవస్థను అభివృద్ధి చేసి రైతుల ప్రశ్నలకు మరింత ఖచ్చితమైన సమాధానాలు అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, వ్యవసాయ నిపుణులు, విస్తరణ అధికారులు మరియు ఇతర భాగస్వాములు పాల్గొన్నారు

# మే 24 న నిర్వహించే రెడ్డి సంఘం మండల సమావేశం విజయవంతం చేయాలి

క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మే 24 ఆదివారం నిర్వహించే రెడ్డి సంఘం మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి,ప్రధాన కార్యదర్శి జక్క సుధాకర్ రెడ్డి రెడ్డి సోదరులను కోరారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మే 24 న వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంఘం మండల సమావేశంలో భవిష్యత్తులో నిర్వహించే కార్యాచరణ గురించి చర్చించడం జరుగుతుందని సమావేశం విజయవంతంకై రెడ్డి సోదరులంతా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కొమిరెల్లి సంజీవరెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, పైళ్ళ మల్లారెడ్డి కొలను



రాంరెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి,పడమటి దామోదర్ రెడ్డి, యానాల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# సామాన్యుడిపై భారం మోపడం సరికాదు: కప్పాటి పాండురంగా రెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరల పెరుగుదలను సాకుగా చూపుతూ, చమురు సంస్థలు సామాన్యుడిపై మరోసారి ధరల భారాన్ని మోపడం అత్యంత బాధాకరం. ఐదు రోజుల వ్యవధిలోనే రెండోసారి పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడంపై రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కప్పాటి మాట్లాడుతూ గత శుక్రవారం లీటరుకు 3 రూపాయలు పెంచిన చమురు సంస్థలు, ఆ గాయం మానకముందే నేడు మరోసారి లీటరుకు సుమారు రూపాయి వరకు పెంచడం దారుణం. తాజా పెంపుతో హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర 111.88కి చేరింది. జిల్లాల్లో రవాణా ఖర్చుల వల్ల ధరలు మరింత భారంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినప్పుడు ఆ ప్రయోజనాన్ని సామాన్యులకు అందించని కంపెనీలు, ధరలు పెరిగినప్పుడు మాత్రం వెంటనే భారాన్ని వినియోగదారులపై నెట్టేయడం శోచనీయం. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు వల్ల రవాణా ఖర్చులు పెరిగి, చివరికి



నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకే ప్రమాదం ఉంది. ఇది మధ్యతరగతి, పేద ప్రజల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రేక్షకపాత్ర వహించకుండా, తక్షణమే స్పందించాలి. పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలు, వ్యాట్ తగ్గించి సామాన్యులకు ఉపశమనం కల్పించాలని కప్పాటి పాండురంగా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పటాన్‌చెరు అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

## రూ.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ఆనందదాయకం : శశిధర్ రెడ్డి

## ప్రజా పాలనకు నిదర్శనంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

## కాట శ్రీనివాస్ గౌడ్ కృషితో నియోజకవర్గానికి భారీ నిధులు



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, మే 19: పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి నిరూపితమైందని అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి అన్నారు. జిల్లా ఇంచార్జీ మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలో రూ.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జీ కాట శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పాల్గొన్న శశిధర్ రెడ్డి, ఇస్నాపూర్, జిన్నారం, గుమ్మడిదల, గడ్డపోతారం మున్సిపాలిటీల అభివృద్ధికి భారీ నిధులు మంజూరు చేయడం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అలాగే ఉస్మాన్‌నగర్ కేజీబీవీ అదనపు తరగతి గదుల నిర్మాణం, బానూర్ గ్రామ అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు నిదర్శనమన్నారు. ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, నియోజకవర్గ అభివృద్ధికి కాట శ్రీనివాస్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారని శశిధర్ రెడ్డి కొనియాడారు.





# గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రభుత్వ పథకాలపై అవగాన

**ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి**

**సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్**

మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ అధ్యక్షతన మంగళవారం రోజు జరిగిన సమావేశంలో ప్రభుత్వ పథకాలు ఆయిన, లేబర్ కార్డు, అభ కార్డు గ లేబర్ ఆఫీసర్ , తపాలా శాఖ అధికారులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పాలకూరి రమాదేవి కోరారు, లేబర్ ఆఫీసర్ రాజు,పోస్ట్ ఆఫీసర్ రమేష్,ఆశ్రిత సంస్థ కో ఆర్డినేటర్ ఏం శోభారాణి,ఆశ్రిత సిబ్బంది ధనమ్మ,కవిత,వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ,గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ అమరవీరులకు ఘన నివాళి

**ఉద్యమకారులకు 250 గజాల స్థలం, 25 వేల పెన్షన్ ఇవ్వాలి**

**మాదాసు శ్రీనివాసరావు**

క్రైమ్ మిర్రర్ పాలేరు : నేలకొండపల్లి మండలం కొత్త కొత్తూరు గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల స్మృతి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ,"ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నాం. కమిటీ చైర్మన్ కే. కేశవరావు, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్ నాయకత్వంలో ఉద్యమకారులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని నమ్ముతున్నాం"అని అన్నారు. అనేక త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ఆ రోజు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తించాలి" అని ఆయన కోరారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, నెలకు రూ. 25 వేల పెన్షన్, హెల్త్ కార్డు, ఉచిత బస్ పాసు, ఉద్యమకారుల గుర్తింపు కార్డు వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారుల పట్ల సానుకూలంగా ఉంది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త ప్రకటిస్తారని ఆశిస్తున్నాం" అని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు మందటి వెంకటేశ్వరరావు, వద్దే జగన్, తీగ రాములు,గూగులోతు ఆంజనేయులు, సురగాని యాకయ్య, మేకల వెంకటేశ్వర్లు, కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.





## భారీగా పెంచిన ఆస్తి పన్నులను తగ్గించాలంటూ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి వినతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో విపరీతంగా పెరిగిన ఆస్తిపన్నులపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల జీహెచ్ఎంసీలో విలీనమైన ప్రాంతాలకు అనుగుణంగా పన్నుల విధానం ఉండాలని, ప్రస్తుతం మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికంగా ఆస్తి పన్నులను వసూలు చేస్తున్నారని స్థానికులు పేర్కొన్నారు. హైదరాబాద్ జీహెచ్ఎంసి పరిధిలో అమలవుతున్న విధానాన్నే తమ ప్రాంతంలో కూడా అమలు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, ఆస్తి పన్నుల సమస్యపై జీహెచ్ఎంసి కమిషనర్‌తో చర్చించి, జీహెచ్ఎంసి పరిధిలో అమలులో ఉన్న విధానాన్ని మీర్‌పేట్ ప్రాంతంలో కూడా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు దుర్మరణం

**-కుమారుడి కళ్ళముందే తల్లి మృతి..**



**చౌటుప్పల్,మే19, క్రైమ్ మిర్రర్ :** కుమారుడి కళ్ల ముందే రోడ్డు ప్రమాదంలో కన్నతల్లి ప్రాణాలు కోల్పోయిన విషాద ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చౌటుప్పల్ మండలం, డి నాగారం గ్రామానికి చెందిన ఏనుగు అనసూయ (66) ఆమె కొడుకు ఏనుగు వెంకట్ రెడ్డి వీరిద్దరూ కలిసి అతని బైక్ నెంబర్ టీజీ 30 ఏ 7507 ఫ్యాషన్ ప్రో బైక్ పై మూడు గంటల సమయంలో చౌటుప్పల్ కూరగాయల మార్కెట్ కి వచ్చి సరుకులు కొనుక్కొని తిరిగి అదే బైక్ పై ఇద్దరు కలిసి చౌటుప్పల్ నుండి డి.నాగరం గ్రామానికి వెళుతుండగా మార్గమధ్యలో లక్కారం గ్రామ పరిధిలో గల టిడిపి ఆఫీస్ వద్ద ఎన్హెచ్65 హైవే పై సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో అతడి బైక్ వెనకాల నుండి వస్తున్న అశోక్ లేలాండ్ వెహికల్ నెంబర్ టిఎస్ జీరో ఫైవ్ యు సి 0018 నెంబర్ గల వాహనాన్ని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుకుంటూ వచ్చి అతని బైక్ ని డికొట్టగా బైక్ పై ఉన్న తల్లి కొడుకు ఇద్దరు కిందపడిపోగా ఏనుగు అనసూయ తలమీద నుండి అట్టి అశోక్ లీలన్ వాహనం వెళ్లి ఆమె అక్కడికక్కడే మృతి చెందింది, మృతురాలి కుమారుడి మోచేతికి,కుడికాలు బొటనవేలికి గాయాలు కాగా వెంటనే వారిని చౌటుప్పల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు ఏనుగు లింగారెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మథ కుమార్ తెలిపారు.

# సుందరయ్య పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** కమ్యూనిస్ట్ పార్టీ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య పోరాట స్ఫూర్తితో ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిపిఎం నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మీర్పేట్ డివిజన్ పరిధిలోని కేశవరెడ్డి నగర్ కమ్యూనిటీ హాల్లో సిపిఎం బాలాపూర్ మండల కమిటీ, ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రకాష్ రెడ్డి అధ్యక్షతన సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహా, ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణానికి పుచ్చలపల్లి సుందరయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రాంతంలో నిజాం నవాబు పాలనలో సాగిన వెట్టి చాకిరి, భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని నడిపిన మహా నాయకుడు సుందరయ్య అని గుర్తు చేశారు. నేటి రాజకీయ నాయకులు సుందరయ్య అనుసరించిన నిబద్ధత, త్యాగం, ప్రజా సేవా మార్గాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం సుందరయ్య నడిపిన వర్గ పోరాటాలు నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజా సమస్యలపై సుందరయ్య పోరాట పంథాలోనే ఉద్యమాలు కొనసాగించాలని




కోరారు. దేశంలో మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ యంత్రాంగంలో కూడా మతాన్ని చొప్పించే ప్రయత్నం కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తోందని విమర్శించారు. నేడు మోడీ ఇందనం ఆదా చేయండని ప్రజలకు చెబుతూ తను మాత్రం విదేశాలు తిరుగుతూ ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నాడని విమర్శలు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న పాలకులపై పోరాటాలే ప్రత్యామ్నాయ మార్గమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన విస్తృత ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గోరెంకల నర్సింహా, మండల నాయకులు దాసరి బాబు, శేఖర్ యాదవ్, యాదగిరి చారి, యాదయ్య, ట్రాన్స్పోర్ట్ యూనియన్ లక్ష్మారెడ్డి, బీసీడబ్ల్యూ నాయకులు వెంకన్న, దాసరి నర్సింహా, చిన్నబ్బాయి, నర్సింహా డివైఎఫ్ఐ విజయ్, జీఎచ్ఎంసీ నాయకులు యాదయ్య, అంజూరి, భారతమ్మ, శ్రీనివాస్, అడ్వొకేట్ రామ్మోహన్ గౌడ్, మహిళా సంఘం నాయకురాలు ఇందిర, ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ (యూటీఎఫ్ )నాయకులు ఏలీషా, రాములయ్య తదితరులు పాల్గొన్నారు.

# యువతకు మంచి సందేశాత్మక చిత్రం ఓ తండ్రి కథ

**దేవరకొండ టౌన్ మే 19 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** సోమవారం రోజు దేవరకొండ మనోజ్ థియేటర్లో పోతుంది కథ సినిమా ప్రివ్యూ షో ప్రదర్శించారు..కన్న బిడ్డలను అల్లారుముద్దుగా కని పెంచి పెద్ద చేసి వారి యొక్క కలలను సహకారం చేయడం కోసం తల్లిదండ్రులు పడేటువంటి కలలను బిడ్డలు సహకారం చేస్తారని ఆశించినటువంటి తరుణంలో ఎదురయ్యేటువంటి అనేక మైనటువంటి మలుపులతో కూడినటువంటి సందేశాత్మక చిత్రం ఓ నాన్న కథ అని ప్రొడ్యూసర్ లెంకల అశోక్ సాగర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆ చిత్రాన్ని స్థానిక మనోజ్ థియేటర్లో ప్రదర్శించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ చిత్రానికి ఆయన ప్రొడ్యూసర్ గా తండ్రిగా నటించినట్లు తెలిపారు. ప్రస్తుతం వస్తున్న రొటీన్ చిత్రాలకు భిన్నంగా తండ్రి కూతురు విషయంలో ఎదురయ్యేటువంటి మలుపులను చిత్ర రూపకంగా రూపొందించినట్లు తెలిపారు. అల్లారుముద్దుగా పెంచుకున్న తన కూతురు. క్షణి కావేశంలో తీసుకునేటువంటి నిర్ణయం వల్ల అటు కూతురు ఇటు తల్లిదండ్రులు ఎదుర్కొనేటువంటి సమస్యలను చిత్ర రూపకంలో రూపొందించినట్లు తెలిపారు. తాను గతంలోనే అశోక్ రెడ్డి, గులాబీమేడ ,శ్రీరంగ నాయక , షూటర్, తో పాటు ఓ తండ్రి కథ నిర్మించి విడుదల చేశానని వాటికి మంచి ప్రజాదరణ వచ్చిందని తెలిపారు. తనది గుర్రంపోడు మండలం మక్కపల్లి గ్రామం అని తాను చిన్నతనం నుండి కలలు కలల పట్ల ఆసక్తి తన చిన్నతనంలో గ్రామాలలో నాటకాలు వేసే వాడిని తెలిపారు. తను నిర్మించేటువంటి సినిమాలు థియేటర్లో రిలీజ్ కాకపోవడం బాధాకరమని చిన్న చిత్రాలను థియేటర్లో రిలీజ్ చేయడానికి ప్రభుత్వం ప్రోత్సహించాలని తెలిపారు. తాను ఇంద్రపతి ,టెంపర్ కృష్ణ, ప్రేమిస్తే చావైనా, మరో మూడు చిత్రాలను నిర్మించబోతున్నానని విడుదలకు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా థియేటర్ నుండి వచ్చిన ప్రేక్షకులు సైతం సినిమా పట్ల వారి అభిప్రాయాలను తెలియజేశారు . స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ ఎల్ఐసి ఏజెంట్ గాజుల రాజేష్ లు మాట్లాడుతూ... నేటి సమాజంలో యువత అన్నలోచిత నిర్ణయాల పట్ల ఎదుర్కొనేటువంటి సమస్యల పట్ల చిత్ర రూపకంగా సాగర్ రెడ్డి నిర్మించడం గొప్ప విషయం అని తెలిపారు. భవిష్యత్తులో సైతం మరిన్ని చిత్రాలను నిర్మించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ






కార్యక్రమంలో చిత్ర దర్శకుడు నంది వెంకట్ రెడ్డి కోట శంకర్రావు, మంచి కంటి వెంకటేశ్వర్లు తోట సుబ్బారావు ,హీరోయిన్ వరణ్య ,పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ పున్నమి శైలజ వెంకటేశ్వర్లు, లయన్స్ క్లబ్ కార్యదర్శి లక్ష్మణరావు మల్లయ్య , కోశాధికారి కొండూరు ఆంజనేయులు ఫోక్ యాక్టర్ యూట్యూబర్ ముసిని అంజిబాబు ఎల్ఐసి సభ్యులు రాములు, రామలింగం, చారి లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు, మాదిరెడ్డి సంధ్యారెడ్డి, గాజుల ఉషారాణి డిసి, చేరుపెల్లి జయలక్ష్మి , డాక్టర్ పి జె సామ్సన్, శివ పార్వతి ,మాకం సువర్ణ ,మక్కపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.